# పరిచయము

## I. బైబిలు చరిత్రను ఎందుకు పఠించాలి?

ఈ ప్రశ్న సరియైనదే. సేవకుడు బైబిలును చదవాలి. దాన్ని తెలుసుకోవాలి. యితరులకు ఉపదేశించాలి. వ్యక్తిగతమైన క్షేమాభివృద్ధి కొరకు క్రైస్తవులందరు స్వంతగా బైబిలు చదవాలి. కాలేజి పాఠ్య క్రమంలో భాగంగా బైబిలు చరిత్రనెందుకు చదవాలి?

**1. ఎందుకంటే, బైబిలు చాలా ప్రచారం కలదై ఎరుగబడింది. –** క్రైస్తవ లోకంలో దాని కథలు ప్రతి యింట చదువబడుతూ, చెప్పబడుతూ ఉంటాయి. సంఘంలో దానికి అత్యున్నతమైన స్థానముంది. లాడ్జిలోనూ గౌరవపదమైన చోటు ఉంటుంది, శాసన సభ హాలులోను, న్యాయస్థానాల్లోను కూడా అలాటి స్థానమే ఉంటుంది. ఉత్కృష్టమైన ఆధునిక సాహిత్యంతో అది పెనవేసుకుంది, మరియు మూడు వందల భాషల్లోనికి అది తర్జుమా చేయబడింది.[1] ప్రత్యక్షంగాను, పరోక్షంగాను లోకంలోని మరి ఏ యితర పుస్తకం కంటెను పదిరెట్లు ఎక్కువ రచనలను అది ఉత్పత్తి చేస్తుంది. అలాటి గ్రంథం, అంత ప్రచారం కలది, అంత సృజనాత్మకమైనది, స్వతంత్రమైన ఏ సంస్కృతి పథకంలోనైనా భాగంగా స్వీకరింపబడుతుంది.

**2. ఎందుకంటే అది అతి తక్కువగా తెలుసుకోబడింది. –** బైబిలును చదివే దానికంటెను జనులు బైబిలును గూర్చి అధికంగా వింటూ ఉంటారు. పఠించే దానికంటె ఎక్కువగా దానిని గురించి వింటారు. దాన్ని గూర్చి వారికున్న జ్ఞానం పైపైన ఉండేదే. దాని సంబంధమైన స్పష్ట అవగాహన వారికి లేదు. ఐగుప్తు, పర్షియా, గ్రీసు, రోముల చరిత్రను విద్యార్థి సంక్షిప్తంగా మాత్రమే నేర్చుకుంటాడు. కాలేజి గ్రాడ్యుయేట్స్‌లో ఎంత మంది అబ్రాహాము లేదా మోషే లేక దావీదు అనే వారిని గూర్చి సమగ్రమైన సమాచారాన్ని యివ్వగలరు? లేక ప్రభువైన యేసుకుగాని, పౌలుకుగాని సంబంధించిన జీవిత గాథల్లోగల ఒక డజను వాస్తవాలను చెప్పగలరు?

**3. ఎందుకంటే బైబిలు ప్రణాళిక చరిత్రాత్మకమైనది. –** అది తర్క శాస్త్రానికిగాని, విజ్ఞాన శాస్త్రానికిగాని సంబంధించినది కాదు. దాని పుటలలో విమోచన చారిత్రికంగా పొరలు విప్పబడింది; దానిని చారిత్రాత్మకంగా పఠించాలి. నిస్సందేహంగా ఒక వచనంలో నుండి మంచిని, ఒక వాస్తవాన్ని, పురుషుని, చారిత్రకమైన అమరికలో యిస్తుంది; దాని సంబంధాలను పునరుద్ధరించినప్పుడు మరి ఇంకెంత ఎక్కువగా యిస్తుందో! ఒక గొప్ప చిత్ర పటాన్ని ముక్కలుగా కత్తిరించి, ఆ ముక్కలను బహుమతికి సమర్పించినట్లు ఊహించు; ఇక్కడ ఒక పొద, అక్కడ ఒక బండ, యింకో ముక్కలో నీలి మేఘపు తునక లేక దాని ప్రతిబింబింపజేసే నీళ్ల కొలను లాంటివి ఉన్నాయనుకో; ప్రతి ఒక్క దానిలో ప్రతిభ

తప్పక కనిపిస్తుంది, అయినా గంభీరమైన కళా చిత్రాన్ని మనుష్యులు అలా పరిశీలించరు; కళాత్మకమైన విలువలను జనులతో లెక్కగట్టరు. మాగ్నాకార్టా, లూథర్ వ్యాఖ్యలు, లేదా అబ్రాహాం లింకన్ శీలం అనేవి తప్పక శ్రద్ధగా చదవాలి; చారిత్రాత్మక దృక్పథంలో చూచినప్పుడు, అవి చాలా ఆసక్తిని కలిగిస్తాయి. అబ్రాహాము, మోషే, దావీదు, పౌలులను గూర్చి వ్యక్తులుగా తెలిసికొన గోరినట్లయితే, అబ్రాహాముతో చేయబడిన నిబంధనను గాని, సీనాయి మరియు కల్వరి దృశ్యాలను గాని, లేదా పెంతెకొస్తు ప్రసంగాన్నిగాని నీవు గ్రహించగోరినట్లయితే, గంభీరమైన మొత్తంలోని భాగాలుగా మాత్రమే నీవు వాటిని తెలిసికోగలవు. బైబిలును చారిత్రక దృష్ట్యా చదవాలి.

**4. దానిలోని ఏకతను తెలుసుకోడానికి.** – బైబిలు కేవలం ఒక్క పుస్తకం కాదు; అది అనేక పుస్తకాల కూర్పు. దానిని రాసిన నలభైమంది లేఖకులు దేశ కాలావధుల విస్తీర్ణతచేత విడిపోయారు. వాళ్ళు సంస్కృతిలోని వివిధ వర్గాలకు చెందినవాళ్ళు. గొడ్లు కాచుకునేవాళ్ళు, చేపలు పట్టేవాళ్ళ దగ్గరనుంచి రాజకవులు, ఉత్తమ పండితులవరకు అందులో ఉన్నారు. కాని కూర్పు మాత్రం సమతుల్యంగా గొప్పగా ఉంది. చరిత్ర, న్యాయాంగం, కవిత్వం, ఇతిహాసం, గేయం, సామెత, ప్రవచనం ఉపమానం, ఉపన్యాసం, పత్రిక, బోధ మొదలైనవన్నీ ఈ గ్రంథంలోని పుటల్లో చోటు చేసుకున్నాయి. ఈ నలభైమంది వారిలో ఒకరి రచన మరొకరికి తెలియకుండా అజ్ఞాతంగానే రాసారు, అయినా ఇది ఏక పుస్తకంగా రూపుదిద్దుకుంది. ఈ నలభైమంది ఒకరినొకరు ఎరుగని వారైనప్పటికీ, ఆత్మైక్యత మరియు ఉద్దేశం వాస్తవానికి ఏక కార్యసిద్ధి కలిగించింది. దైవిక ప్రయోజనా బద్ధమైన ఏక సూత్రత, విమోచన కొరకు చేసిన దైవికమైన త్యాగం ఎడతెగని తొగరు దారంగా ఈ 66 పుస్తకాలను గుచ్చి ఏక పుస్తకంగా చేసింది. కొద్ది కొద్దిగా, ఒక యుగం గడచిన తరువాత మరొక యుగానికి అందలి ఉద్దేశం తేటతెల్లమయింది; "మొదట చిగురాకు తరువాత కంకి, కంకిలోంచి గింజలు పొడమినట్లు" ఈ పుస్తకంలో విషయం విచ్చుకుంది. క్రీస్తు వీటన్నింటిలో కేంద్ర బిందువు. ఆయన శీర్షంనుంచి రేఖలన్నీ వచ్చి కలుసుకుంటాయి. పరదైసును పోగొట్టుకున్నవైపునుండి, పరదైసును పొందినవైపునుండి గాని వచ్చిన రేఖలన్నీ ఆయన శీర్షంనుండి విచ్చుకున్నవే, క్రీస్తు అన్నింటికి ఆధారభూతుడు. ఆయన లేకుంటే అంతా అవ్యక్తం; ఆయన ఉంటే సమస్త (జగత్) వ్యవస్థ, రమ్యత్వం, క్రమం, ఏకత్వం కలుగుతుంది.

**5. మానవ చరిత్రను తెలిపే గ్రంథంగా.** – స్వజనమును గూర్చిన చరిత్రను ఎరుగని వాడెవ్వడూ విశాలమైన నాగరికతకు చెందినవాడుగా చెప్పుకోలేడు. వ్యక్తిగతమైన సాహస కృత్యములోనైనా, పతనంలోనైనా, గంభీరమైన పాఠాలు అన్ని కాలాలకు చెందిన, సారవంతమైన సాహిత్యపు చరిత్రలో దాగి ఉన్నాయి. భూమిపైనున్న గుర్తింపు గలిగిన మానవ జాతులలో హెబ్రీయులనే వారి ఆరంభం, వారి భోగభాగ్యాలు, పతనాలు వగైరాలను బైబిలు పూర్ణంగా జాడకట్టుతోంది. వారి చరిత్ర అనే నూలుతో ప్రతి గొప్ప ప్రాచీన దేశపు భోగభాగ్యాలు కలిపివేయబడ్డాయి. అలాగే, కల్దీయ, ఐగుప్తు, అష్షూరు, బబులోను, పర్షియా, మాసిదోనియా, రోము అనేవన్నీ వాటి వాటి (హెబ్రీయులతో) పరిధిలో తాకబడ్డాయి.

**6. బైబిలునందుగల విశ్వాసాన్ని భద్రపరచడానికి.** – మనం వేలాది బాల్య స్మృతులను అధిగమిస్తాం. అనేక సంవత్సరాలు గడిచాక మన చిన్ననాటి ఇంటికి తిరిగి వస్తాం. ప్రతీది అప్పుడు ఎంతో మారినట్లుంటుంది! పాత యిల్లు, ధాన్యపు కొట్టు, మనం ఆటలాడిన లేక విశ్రమించిన పొలాలు, సంకేతంగా ఉంచుకున్న కొండ దిగువ భాగం, మనం స్నానం చేసిన, చేపలుపట్టిన, లేక స్కేటింగ్ ఆడిన సెలయేరు అన్నీ తమ కొల పరిమాణాల్లో మారిపోయాయి. అవి ఉన్నా లేకున్నా మన జీవితం ఇప్పుడు ఎదిగిపోయింది. బాల్యస్మృతుల లాగానే మన తండ్రి బైబిలు మీద మన విశ్వాసం తొలిగే అపాయం ఉంది. బైబిలును గురించిన అజ్ఞానంలోనే అపాయం ఉంది; దానికి పరిష్కారము, మేలైన సంగ్రహమైన జ్ఞానం కలిగి ఉండడమే.

## II. **బైబిలు చరిత్ర ఉద్దేశం.**

బైబిలు ప్రాథమిక ఉద్దేశము మత సంబంధమైనది. చరిత్ర అంతటిలో మతము ప్రాముఖ్యమైనదై ఉంది. అది కళ, పద్యము, చట్టాలు, ఆచారాలు, కుటుంబ జీవితము, తరచుగా గొప్ప యుద్ధములు అనే వాటితో పెనవేయబడింది. అయినా, అది సూత్ర ప్రాయంగా అనుకోనిదిగాను, రెండవ స్థానంలో ఉన్నదిగానూ భావించబడింది. రాజకీయాలు, బుద్ధికుశలత సామ్రాజ్యాల నిర్మాణం, పూర్వ శిల్పకళా వైభవం, కళాకృతులు, సాహిత్యం, చట్టాలు మొదలైనవి మాత్రం మొదటి స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి.

దానికి భిన్నంగా, బైబిలు చరిత్రలో, మత సంబంధమైన ఉద్దేశము ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తోంది. అద్భుతమైన దాని కథలో మొదటినుండి కడపటివరకు, ప్రతి ప్రాచీన గొప్ప రాజ్యంతో ఏర్పరచబడిన దేవుని ప్రజలు సంబంధం కలిగియున్నారు. వారు ఉన్నత స్థితికి వెళ్లడానికి ఉన్న కొన్ని మెట్లను గూర్చియు, వారి పతనానికి గల కారణాలను గూర్చియు కొంతవరకు నేర్చుకుందాం. అయినా, బైబిలు సాధారణమైన చరిత్ర సంభవాలతో కూడినదై ఉంది. పితరులు, యూదులు, క్రైస్తవులు అనే మూడు గొప్ప యుగాల్లో–నిజమైన మత ఆరంభం, దాని చారిత్రక పురోభివృద్ధిని జాడ కట్టడమే ఇందలి ప్రాథమిక ఉద్దేశమైయుంది. గొప్ప చారిత్రక మతాన్ని మనిషి నమ్మకపోయినా, దాన్ని గురించిన పరిజ్ఞానం లేకుండా ఉండడు.

## III. **బైబిలు చరిత్ర యుగములు.**

బైబిలు చరిత్ర కాలాల్లో లేక యుగాల్లో మూడు ప్రధాన సంఘటనలు గుర్తించ బడ్డాయి: (1) సీనాయి కొండపై మోషే ధర్మశాస్త్రం యివ్వబడడం; (2) పెంతెకొస్తు దినాన పరిశుద్ధాత్మ దిగి రావడం; (3) చివరి అపొస్తలుని మరణం. యుగాలు ఈ క్రింది విధంగా నిర్వచింపబడవచ్చు:

1. పితరుల యుగం,[3] క్రీ.పూ. 4004–1491. సృష్టినుండి ధర్మశాస్త్రం యివ్వబడే వరకు.

2. యూదుల యుగం, క్రీ.పూ. 1491నుండి క్రీ.శ. 30. ధర్మశాస్త్రం యివ్వబడినది మొదలు పరిశుద్ధాత్మ దిగి వచ్చినంతవరకు.
3. క్రైస్తవ యుగం, క్రీ.శ. 30–100 పరిశుద్ధాత్మ దిగి వచ్చినది మొదలు అపొస్తలుడైన యోహాను మృతి పొందేవరకు.

మొదటి దాని గుణ లక్షణం కుటుంబం – కుటుంబ ప్రత్యక్షత, కుటుంబ మతము, కుటుంబ పరిపాలన; రెండవది, జాతీయమైనది – జాతీయ మతం, జాతీయ నిబంధన; మూడవది, (మానవ) జాతికి సంబంధించినది – ప్రపంచ వ్యాప్తమైన మతము, సందేశము. దేవుడు మొదటి యుగంలో పితరుల ద్వారా కుటుంబాలతో మాట్లాడారు; రెండవ దానిలో మోషే ద్వారా జనాంగంతో మాట్లాడారు; మూడవ దానిలో తన కుమారుని ద్వారా లోక మంతటితో మాట్లాడుతున్నారు.

## IV. పాత నిబంధన చరిత్ర కాలములు.

చరిత్ర సంభవాలను సరియైన దృక్పథంలో నిలపాలంటే, చరిత్ర ఆధారాలు, వాటి తేదీలు అనే కొన్నింటిని మొదట స్థిరంగా నిర్ణయించాలి. ఆయా ఘటనలను వాటి కాలాలకు చేర్చి పేర్కొనడంలో అధికారాన్ని సంపాదించడానికి ఒక గంట వ్యయం చేసినట్లయితే అది ఒక జీవిత కాలపు సేవగా పరిగణింపబడుతుంది.

1. జల ప్రళయమునకు ముందు కాలము, క్రీ.పూ. 4004–2348. సృష్టినుండి జలప్రళయమువరకు.
2. జల ప్రళయానంతర కాలము, క్రీ.పూ. 2348–1921. జల ప్రళయమునుండి అబ్రాహాము పిలువబడినంతవరకు.
3. పితరుల కాలము, క్రీ.పూ. 1921–1706. అబ్రాహాము పిలువబడినది మొదలు ఐగుప్తునకు వలస పోయినంతవరకు.
4. చెర కాలము, క్రీ.పూ. 1706–1491. ఐగుప్తునకు వలస పోయినది మొదలు నిర్గమమువరకు.
5. ప్రయాణ కాలము, క్రీ.పూ. 1491–1451. నిర్గమమునుండి యొర్దాను నది దాటేవరకు.
6. యుద్ధ విజయము, క్రీ.పూ. 1451–1400. యొర్దాను నది దాటినది మొదలు యెహోషువ మరణంవరకు.
7. న్యాయాధిపతులు, క్రీ.పూ. 1400–1095. యెహోషువ మరణంనుండి, సౌలు అభిషేకింపబడేవరకు.
8. ఐక్యరాజ్య కాలము, క్రీ.పూ. 1095–975. రాజుగా సౌలు అభిషేకింపబడినది మొదలు రెహబాము సింహాసనాన్ని అధిష్టించేవరకు.
9. ద్వంద్వ రాజ్యము, క్రీ.పూ. 975–722. రెహబాము సింహాసనాన్ని ఎక్కినది మొదలు షోమ్రోను పతనంవరకు.
10. యూదా మాత్రమే, క్రీ.పూ. 722–586 షోమ్రోను పతనంనుండి యెరూషలేము

పతనంవరకు.

11. చెర కాలము, క్రీ.శ. 586–536. యెరూషలేము పతనంనుండి జెరుబ్బాబెలు క్రింద తిరిగి వచ్చేవరకు.
12. చెరానంతర కాలము, క్రీ.శ. 536–400. (యూదులు) తిరిగి వచ్చినది మొదలు పాత నిబంధన గ్రంథ రచన ముగియువరకు.

---

సూచనలు

[1]1921 నాటికి ఈ తర్జుమా లెక్క యివ్వబడింది. [2]Dean had “wrought.” [3]అది బైబిలు కాల నిర్ణయ పట్టిక చాలా అనిశ్చయమైనది. అంగీకరింపబడే విధానం కరువైనందున, బైబిలు మార్జిన్‌లో గుర్తింపబడిన ఉషర్ యొక్క కాల నిర్ణయం యిక్కడ యివ్వబడింది. దాదాపు వంద సంవత్సరాల తరువాత నిర్గమము జరిగి యుండవచ్చు.

## పాత నిబంధన రచనల చర్చనీయాంశములు

ఆదికాండము: ఆరంభముల గ్రంథము
నిర్గమకాండము: బానిసత్వంనుండి జాతిగా రూపొందడం
లేవీయకాండము: చట్టములు, చట్టములు, చట్టములు
సంఖ్యాకాండము: అరణ్య ప్రయాణములు
ద్వితీయోపదేశకాండము: మోయాబు మైదానములో ఉజ్జీవము
యెహోషువ: భూ వాగ్దానపు నెరవేర్పు
న్యాయాధిపతులు: ప్రతి ఒక్కడు తన దృష్టిలో మంచిదిగా తోచినది చేసినప్పుడు
రూతు: ప్రేమయొక్క నమ్మకత్వం
1 సమూయేలు: మార్పుచెందు సమయము
2 సమూయేలు: మార్పుచెందు సమయము
1 రాజులు: ప్రవక్తలు, రాజులు
2 రాజులు: ప్రవక్తలు, రాజులు
1 దినవృత్తాంతములు: యాజకులు, రాజులు
2 దినవృత్తాంతములు: యాజకులు, రాజులు
ఎజ్రా: చెరపట్టబడినవారు రెండు సార్లు తిరిగి రావడం – దేవాలయపు పునః నిర్మాణం, సంస్కరణలు
నెహెమ్యా: యెరూషలేము పట్టణ పునఃనిర్మాణం
ఎస్తేరు: నశింపకుండ యూదులను కాపాడడం
యోబు: నీతిమంతులు శ్రమపడేది ఎందుకు?
కీర్తనలు: యూదుల కీర్తనల పుస్తకం
సామెతలు: జ్ఞానులకు మాటలు, ధన్యకరమైన జీవితం
ప్రసంగి: "భూమిమీద మనం ఏమి చేయాలి?"
పరమగీతము: ప్రేమ సౌందర్యము
యెషయా: మెస్సీయాను గూర్చిన ప్రవక్త
యిర్మీయా: విలపించు ప్రవక్త
విలాపవాక్యములు: అయిదు దుఃఖకరమైన పాటలు
యెహెజ్కేలు: కెబారు నదీ తీరాన ప్రవక్త
దానియేలు: ఉద్దేశము, ప్రార్థన, ప్రవచనంతో కూడిన ప్రవక్త
హోషేయ: చితికిపోయిన కుటుంబముగల ప్రవక్త
యోవేలు: మిడతల తెగులు, పెంతెకొస్తు ప్రవక్త
ఆమోసు: సాంఘీక న్యాయము, సాహిత్య నడక గల ప్రవక్త
ఓబద్యా: ఎదోము, ఎదోము, ఎదోము
యోనా: పరజన ద్వేష బుద్ధిగల ప్రవక్త
మీకా: పేదలకును, అనేకార్థములు స్ఫురించునట్లు చెప్పు ప్రవక్త
నహూము: నీనెవె సమాధి గీతము
హబక్కూకు: "మరియు యింకను" అనే ప్రవక్త
జెఫన్యా: న్యాయ నిర్ణయ జ్యోతిని కలిగిన ప్రవక్త (1:12)
హగ్గయి: చెరానంతరము యథార్థముగా హెచ్చరించు ప్రవక్త
జెకర్యా: చెరానంతరము సాంకేతికముగా హెచ్చరించు ప్రవక్త
మలాకీ: చివరి మాటలను చెప్పిన ప్రవక్త. యుగాంతమునకివ్వబడిన దేవుని వాక్యము

## హెబ్రీ బైబిలులోను మూడు ముఖ్యమైన భాగాలు

I. ధర్మశాస్త్రము – తోరా (5 పుస్తకాలు)
   - ఎ. ఆదికాండము
   - బి. నిర్గమకాండము
   - సి. లేవీయకాండము
   - డి. సంఖ్యాకాండము
   - ఇ. ద్వితీయోపదేశకాండము

II. ప్రవక్తలు – నెబియమ్ (8 పుస్తకాలు)
   - ఎ. ముందటి ప్రవక్తలు
     1. యెహోషువ
     2. న్యాయాధిపతులు
     3. సమూయేలు (1, 2)
     4. రాజులు (1, 2)
   - బి. తరువాత ప్రవక్తలు
     1. యెషయా
     2. యిర్మీయా
     3. యెహెజ్కేలు
     4. పన్నెండు మంది పుస్తకాలు (చిన్న ప్రవక్తలు)

III. రచనలు – కెతూబిమ్ (11 పుస్తకములు)
   - ఎ. కీర్తనలు, సామెతలు, యోబు
   - బి. అయిదు చుట్టలు – మెగిల్లోత్
     1. పరమగీతము
     2. రూతు
     3. విలాపవాక్యములు
     4. ప్రసంగి
     5. ఎస్తేరు
   - సి. దానియేలు, ఎజ్రా/నెహెమ్యా దినవృత్తాంతములు (1, 2)

## సెప్టూజెంట్ యొక్క నాలుగు ప్రధాన భాగములు

## (హెబ్రలోనుండి గ్రీకులోనికి తర్జుమా)

I. ధర్మశాస్త్రము: కాండ పంచకం (5 పుస్తకాలు)
   ఆదికాండమునుండి ద్వితీయోపదేశకాండమువరకు

II. చరిత్ర (12)
   యెహోషువనుండి ఎస్తేరువరకు

III. పద్య కావ్యము (5)
   యోబునుండి పరమగీతమువరకు

IV. ప్రవచనము (17) యెషయానుండి మలాకీవరకు
   A. పెద్ద – యెషయానుండి దానియేలువరకు (5)
   B. చిన్న – హోషేయనుండి మలాకీవరకు (12)